క్లుప్తంగా

సీసీరోడ్డు పనులకు భూమిపూజ



మాట్లాడుతున్న చైర్మన్ రాజేశ్వర్‌రావు, కౌన్సిలర్ విజయలక్ష్మి

జమ్మికుంట: మున్సిపల్ పరిధి పదోవార్డులో కౌన్సిలర్ పొనగంటి విజయలక్ష్మి ఆధ్వర్యంలో సీసీరోడ్డు పనులకు మున్సిపల్ చైర్మన్ తక్కళ్ల పెల్లి రాజేశ్వర్‌రావు ఆదివారం భూమిపూజ చేశారు. రూ.తొమ్మిది లక్షల వ్యయంతో పనులు చేపడుతున్నామని, రానున్న రోజుల్లో మరింత అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. సహకరించిన ప్రజలు, మున్సిపల్ అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పొనగంటి మల్లయ్య, మున్సిపల్ అధికారులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

చెల్పూర్‌లో హెల్త్‌క్యాంప్



పరీక్షలు చేయించుకుంటున్న ప్రణవ్

హుజూరాబాద్: మండలంలోని చెల్పూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితెల ప్రణవ్ సహకారంతో బిగ్ టీవీ, రెనె హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆదివారం మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామస్తులకు వైద్య సిబ్బంది వివిధ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ... ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా శిబిరం నిర్వహించినట్లు తెలిపారు.

సన్మానం



వెంకటస్వామిని సన్మానిస్తున్న గ్రామస్తులు

ఇల్లందకుంట: ఎమ్మెస్పీ(మహజన సోషలిస్టు పార్టీ) రాష్ట్ర కో ఆర్డినేటర్‌గా మండలంలోని సీతంపేట గ్రామానికి చెందిన ఇంజం వెంకటస్వామి ఎన్నికయ్యారు. ఆదివారం వెంకటస్వామిసరిత దంపతులను గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రాజయ్య, మాంత్ శంకర్, పెద్దోజు అరవిందచారి, మాజీ ఉపసర్పంచ్, మెడదుల సతీష్, యాదవ సంఘం నాయకులు తుపాకుల సతీష్, కుమారస్వామి, బాలు, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

హుజూరాబాద్: పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఆదివారం తెలంగాణ మాల మహానాడు నాయకులు సింహగర్జన సభకు సంబంధించిన పోస్టర్ ఆవిష్కరించారు. డిసెంబర్ 1న జరిగే మాలల సింహగర్జన సభ జరగనుందని భారీగా తరలి రావాలని కోరారు. కార్యక్రమంలో సీనియర్ నాయకుడు సొల్లు బాబు, కాయిత రాములు, పాక సతీష్, తోగారు స్వామి, పసుల స్వామి, కోడం నర్సింగం, సొల్లు సునీత, వేముల పుష్పలత, జూపాక శ్రీనివాస్, తోగరు భిక్షపతి, ముక్క రమేష్ , గునిగంటి మొగిలి, సందమల్ల సంపత్, ముక్క నరసింగం, జూపాక నర్సింగం, ముక్క రమేశ్ తదితరులు ఉన్నారు.

తల్లిదండ్రులకు అవగాహన



మాట్లాడుతున్న యాదగిరి శేఖర్‌రావు

మానకొండూర్: విద్యార్థుల ఎదుగుదలలో ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రుల కృషి చాలా అవసరమని ట్రస్మా రాష్ట్ర అడ్వైజర్ యాదగిరి శేఖర్‌రావు అన్నారు. మండల కేంద్రంలోని చాణక్య ఉన్నత పాఠశాలలో ఆదివారం ఎడ్యుకేషనల్‌పై విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రస్తుతం సాంకేతిక రంగం చాలా అభివృద్ధి చెందుతుందని పిల్లల ఉజ్వల భవిష్యత్ కోసం ఉపాధ్యాయులతో పాటు పేరెంట్స్ ముఖ్యమేనని, పిల్లలు ప్రయోజకులు అయ్యేదాక ప్రముఖ పాత్ర పోషించాలన్నారు. టీచర్లు చదువు, క్రమశిక్షణ నేర్పుతారని, విద్యార్థి ఇంటికి వచ్చిన పేరెంట్స్ గమనించాలన్నారు. విద్యార్థుల భవిష్యత్ కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. పాఠశాల కరస్పాండెంటు ఆడెపు రవీందర్ మాట్లాడుతూ.. విద్యా ప్రమాణాలు పెంపొందించేందుకు తీసుకోవాల్సిన అంశాలను వివరించారు.

‘ఉపాధి’లో పశువుల పాకలు

- గన్నేరువరం మండలానికి 80 యూనిట్లు కేటాయింపు
- ఈజీఎస్ పూర్తి సబ్సిడీపై నిర్మాణాలు
- రైతుల నుంచి దరఖాస్తుల ఆహ్వానం



పీచుపల్లిలో పశువుల పాక పరిశీలిస్తున్న అధికారులు (ఫైల్)

గన్నేరువరం: మనుషులు తల దాచుకోవడానికి ఇల్లు ఎంతో అవసరమో.. పశువులు, గొర్రెలు, మేకలు ఆరోగ్యంగా ఉండటానికి షెడ్లు, కొట్టాలు(పాకలు) అంతే ముఖ్యం. వీటిని నిర్మించుకోవడానికి ఆర్థిక స్తోమత లేని చాలామంది పశువులు, గొర్రెలు, మేకలు, కోళ్లు, పందుల పెంపకందారులు ఇబ్బందులు పడుతున్నారు. అలాంటి రైతులు, పెంపకందారులు పశువుల పాకల నిర్మాణాలను పూర్తిగా సబ్సిడీపై నిర్మించుకోవడానికి ప్రభుత్వం ఆర్థిక సాయమందించేందుకు ప్రణాళికలు రూపొందించింది. ఇందులో భాగంగా జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో వీటి నిర్మాణాలకు కసరత్తును పూర్తి చేసింది. ఆసక్తి గల రైతులు, పెంపకందారుల నుంచి దరఖాస్తులను కోరుతోంది.

ఇది పరిస్థితి..

2016లో గన్నేరువరం మండలం ఏర్పాటు నుంచి పశువుల పాకల నిర్మాణాలు నిలిచిపోయాయి. ఉమ్మడి బెజ్జంకి మండలంలో మండలంలోని వివిధ గ్రామాల్లో జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో 30 వరకు పశువుల పాకల నిర్మాణాలు అధికారులు చేపట్టారు. కాగా చాలా గ్రామాల్లో రైతులు, పశువుల పెంపకందారులకు పశువుల పాకల్లేవు. దీంతో పశువులను ఆరుబయట, చెట్ల కింద కట్టేస్తున్నారు. వాన, చలి, ఎండకు తట్టుకోలేక రోగాలబారిన పడుతున్నాయి. దూడలు, మేకలు, లేగలు, గొర్రె పిల్లలు మృత్యువాత పడుతున్నాయి. వానాకాలంలో మేత తడిసి వృథా అవుతోంది. అడవి జంతువులతోపాటు కుక్కల దాడుల సంఘటనలున్నాయి. దీంతో వాటి పెంపకందారులకు తీవ్ర నష్టం జరుగుతోంది. వీటి బారి నుంచి కాపాడుకోవడానికి అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ తరుణంలో ప్రభుత్వం పశువుల పాకల నిర్మాణాలు చేపడుతుండటంతో.. రైతులు, వివిధ పశువుల పెంపకందారులకు మంచి అవకాశం లభించింది.

80 యూనిట్లు కేటాయింపు

మండలంలో 16 గ్రామ పంచాయతీలుండగా.. గొర్రెలు, పశువులు, కోళ్లు, పందుల పాకల నిర్మాణాలకు జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో 80 యూనిట్లు కేటాయించారు. గొర్ల పాక నిర్మాణానికి రూ.లక్ష, పశువుల పాకకు రూ.80వేలు, కోళ్ల షెడ్డు నిర్మాణానికి రూ.70వేలు, పందుల పాక నిర్మాణానికి రూ.80వేలు ఇవ్వనున్నారు. గొర్రెల పాక నిర్మాణానికి 20 గొర్లు, పశువుల పాక నిర్మాణానికి 5 పశువులు, కోళ్ల షెడ్డుకు 100 కోళ్లు, పందుల పాకకు 15 పందులను దరఖాస్తుదారులు కల్గి ఉండాలని అధికారులు తెలిపారు. పశువుల పాకలు నిర్మించుకోవడానికి జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో జాబ్ కార్డు, ఆధార్ కార్డు, సన్న, చిన్నకారు రైతై ఉండటంతోపాటు గ్రామ పంచాయతీ తీర్మానం, పశు వైద్యాధికారి సర్టిఫై చేయాల్సి ఉంటుంది. పదిహేనున్నర ఫీట్ల పొడవు, 10 ఫీట్ల వెడల్పుతో వీటి నిర్మాణాలు చేపట్టనున్నారు. వీటి నిర్మాణాలను పూర్తి చేసిన అనంతరం రైతుల బ్యాంక్ అకౌంటులో ఈజీఎస్ పథకం ద్వారా డబ్బులు జమ చేయనున్నట్లు సంబంధిత అధికారులు తెలిపారు.

దరఖాస్తు చేసుకోవాలి



జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో పశువులు, గొర్రెలు, పందుల పాకలు, కోళ్ల షెడ్ల నిర్మాణాలకు అర్హత గల రైతులు, పశువుల పెంపకందారులు గ్రామ పంచాయతీల్లో దరఖాస్తు చేసుకోవాలి. వాటిని పరిశీలించిన తరువాత అర్హులైనవారికి మంజూరు చేస్తాం. నిర్మాణాలు పూర్తయిన అనంతరం వాటి కొలతలు వేసి డబ్బులు మంజూరు చేస్తాం.

– శ్రీనివాస్, ఇన్‌చార్జి ఎంపీడీవో, గన్నేరువరం

ఎన్‌సీసీతో విద్యా, ఉద్యోగాల్లో అవకాశాలు



మాట్లాడుతున్న సతీశ్‌కుమార్

హుజూరాబాద్: క్రమశిక్షణ అలవర్చుకోవడంలో ఎన్‌సీసీ పాత్ర కీలకమని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే, కిట్స్ కళాశాల సెక్రటరి సతీశ్‌కుమార్ అన్నారు. మండలంలోని సింగాపూర్ గ్రామం కిట్స్ ఇంజినీరింగ్ కాలేజీలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ శంకర్ అధ్యక్షతన 76వ ఎన్‌సీసీ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థి దశలోనే ఉత్తమ క్రమశిక్షణ అలవర్చుకొనే అవకాశం ఎన్‌సీసీ క్యాడెట్లకు దక్కుతుందని, ఎన్‌సీసీ ద్వారా మానసిక, శారీరక ఆరోగ్యం పొందవచ్చునని, ఎన్‌సీసీ విద్యార్థులకు ఉన్నత చదువు, ఉద్యోగాల్లో ఎక్కువ అవకాశాలు ఉంటాయన్నారు. ఎన్‌సీసీ ఆవిర్భావం సందర్భంగా కళాశాలలో వారం రోజులుగా విద్యార్థులకు పలు రకాల పోటీలను నిర్వహించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ వి. శమిత, హవల్దార్ షిండే, కళాశాల అధ్యాపకుడు భాస్కర్ ప్రకాశ్, క్యాడెట్లు ఉన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



శ్రీనివాస్‌రెడ్డిని సన్మానిస్తున్న ప్రణవ్‌బాబు

ఇల్లందకుంట: రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితెల ప్రణవ్‌బాబు అన్నారు. జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీలో సభ్యుడిగా ఎన్నికైన మండలంలోని లక్ష్మాజిపల్లి గ్రామానికి చెందిన ఉప్పుల శ్రీనివాస్‌రెడ్డిని ఆదివారం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ.. రైతులకు అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఇంగిలే రామారావు, సీనియర్ నాయకులు గోడిశాల పరమేష్, సింగిరెడ్డి గోపాల్‌రెడ్డి,మూడెత్తుల మల్లేష్, ఎడ్ల కిషన్‌రెడ్డి, ఉప్పుల అమరేందర్‌రెడ్డి, మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండీలాల్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక చేయూత

వీణవంక: హుజూరాబాద్ మండలం చెల్పూర్ గ్రామానికి చెందిన ఎంబీబీఎస్ విద్యార్థిని శనిగరపు వెన్నెలకు మండల కేంద్రానికి చెందిన ట్యూరిటో సీఈవో పాడి ఉదయానందన్‌రెడ్డి చేయూత నందించారు. వెన్నెల తండ్రి శనగరపు బాజీ తెలంగాణ ఉద్యమంలో కళాకారుడిగా గుర్తింపు తెచ్చుకున్నారు. ఉదయానందన్‌రెడ్డిని కలిసి ఆర్థిక పరిస్థితి గూర్చి తెలియజేయగా అనుచరుల ద్వారా రూ.25వేలు అందించారు. ఈసందర్భంగా సాయం చేసిన ఉదయానందన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సమ్మిరెడ్డి, వెన్నంపల్లి నారాయణ, మంతెన శ్రీధర్, దాసారపు లోకేశ్, వంశీకృష్ణ, సంతోష్, తాళ్లపల్లి కుమారస్వామి, పస్తం కుమార్, శేఖర్ ఉన్నారు.

మృతుల కుటుంబాలకు..



నగదు అందిస్తున్న సంఘం సభ్యులు

మానకొండూర్: మండలంలోని ఈదులగట్టెపల్లి గ్రామానికి చెందిన అంగిడి రాజ్‌కుమార్ కుమారుడు సాయికుమార్ ఇటీవల అగ్ని ప్రమాదంలో మృతిచెందాడు. ఆదివారం మృతుడి కుటుంబానికి ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఆదివాసి ఎరుకల తెగ (కుర్రు) ఉద్యోగుల సంఘం తరుఫున రూ.పదివేలు అందజేశారు. బాలుడు మృతి సంఘటనను రాష్ట్ర అధ్యక్షుడు మొగిలి లచ్చయ్య, ప్రధాన కార్యదర్శి వొలగత్తుల పోచయ్య అడిగి తెలుసుకున్నారు. కుటుంబానికి అండగా ఉంటామన్నారు. రేవెల్లి రాజలింగం, రాజయ్య, మానుపాటి రవి, బుచ్చయ్య, జ్యోతి, బిజిలి శ్రీనివాస్ ఉన్నారు.

కాట్నపల్లిలో..

చొప్పదండి: మండలంలోని కాట్నపల్లి గ్రామానికి చెందిన నిరుపేద కట్టెకోల లక్ష్మణ్ మృతి చెందగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు. మాజీ ఎంపీటీసీ కట్టెకోల తార దంపతులు రైస్, గూడ్స్ ఆటో డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో రూ.ఐదువేలు అందించారు.


కమాన్ బోర్డు యథావిధిగా ఏర్పాటు చేయాలి



మాట్లాడుతున్న బింగి కరుణాకర్

హుజూరాబాద్: మండలంలోని కందుగుల గ్రామంలో బీజేపీ ఆధ్వర్యంలో 1998లో ఏర్పాటు చేసిన కమాన్ బోర్డును కక్ష్యపూరితంగా తొలగించారని యథావిధిగా కమాన్ బోర్డును ఏర్పాటు చేయాలని బీజేపీ జిల్లా కార్యదర్శి బింగి కరుణాకర్ అన్నారు. ఆదివారం గ్రామంలో తొలగించిన కమాన్ బోర్డు ప్రాంతంలో మాట్లాడారు. రోడ్డు వెడల్పు చేసే క్రమంలో 2011లోనే పిల్లర్లను ఏర్పాటు చేస్తే బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు కావాలనే బోర్డును తొలగించేలా చేశారని ఆరోపించారు. ఎలాంటి సమాచారం ఇవ్వకుండా తొలగించడం ఏంటని ప్రశ్నించారు. బోర్డు ఏర్పాటు చేయని పక్షంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. సమావేశంలో నాయకులు మాసాడి ముత్యంరావు, కొండం రాజిరెడ్డి, కేసీరెడ్డి విజేందర్‌రెడ్డి, రావుల రాజిరెడ్డి, చిట్యాల రాజిరెడ్డి, చిట్యాల స్వాతి, లక్ష్మీనారాయణ, సాంబయ్య, రొంటాల శ్రీనివాస్ ఉన్నారు.

సభ్యత్వ నమోదు



శంకరపట్నం: మండలంలోని కేశవపట్నంలో ఆదివారం టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పార్లమెంట్ కన్వీనర్ శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించారు. టీడీపీ సభ్యత్వ నమోదుకు మంచి స్పందన వస్తుందన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఆరీఫ్, పార్లమెంట్ సభ్యుడు ప్రభాకర్, సత్యం, ఎడ్ల వెంకటయ్య, శ్రీధర్, సాబీర్, కొంరయ్య, వీరమల్లు, వెంకన్న, నాయకులు పాల్గొన్నారు.

నివాళి



నివాళి అర్పిస్తున్న మంత్రి సీతక్క

హుజూరాబాద్: పట్టణంలోని గుర్రం హరిబాబు తండ్రి వెంకటేశ్వర్లు ప్రథమ వర్ధంతి సభకు మంత్రి సీతక్క హాజరయ్యారు. వెంకటేశ్వర్లు చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితెల ప్రణవ్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి

గంగాధర: అప్పు చేసి అభివృద్ధి పనులు చేశాం, ఏళ్లుగా నిధుల మంజూరు కోసం ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నాం, పట్టించుకునేవారు కరువయ్యారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని మాజీ సర్పంచుల సంఘం జేఏసీ జిల్లా అధ్యక్షుడు జోగు లక్ష్మీరాజం డిమాండ్ చేశాడు. మండలంలోని మధురానగర్ చౌరస్తాలో ఆదివారం స్థానిక మాజీ సర్పంచులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పదవి కాలంలో ఉన్నప్పుడు గ్రామాల్లో వివిధ సమస్యల పరిష్కారానికి, అభివృద్ధి పనులకు అప్పు చేశామని తీరా రికార్డులైన తరువాత బిల్లులు చెల్లించడం లేదన్నారు. పలువురు ఆస్తులు, పుస్తెలతాళ్లు అమ్ముకున్నారని మరికొందరు అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్నారని, అయినా ప్రభుత్వం పట్టించుకోవడంలేదన్నారు. ఆదివారం భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా బిల్లులు మంజూరు చేసేలా ముఖ్యమంత్రికి జ్ఞానోదయం కలిగించాలని కోరుతూ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు గంగాధర్, వేముల దామోదర్, మేచినేని నవీన్‌రావు, ఎండీ నజీర్, మల్లేశం, వేముల అంజి, ఆదిమల్లు తదితరులు పాల్గొన్నారు.

ఈ సేవా కేంద్రం ప్రారంభం

హుజూరాబాద్: దేశ వ్యాప్తంగా అన్ని కోర్టుల్లో ఈ సేవా కేంద్రాలను సుప్రీంకోర్టు న్యాయమూర్తి వర్చువల్‌గా ప్రారంభించారు. పట్టణంలోని కోర్టులో ఈ సేవా కేంద్రం ప్రారంభంలో హుజూరాబాద్ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జీలు స్వాతి, అలేఖ్య పాల్గొన్నారు. ఈసందర్భంగా జడ్జీలు మాట్లాడుతూ.. ఈ సేవా కేంద్రాల్లో కక్షిదారులు తమ కేసు వివరాలను సులభంగా తెలుసుకోవచ్చని, అదే విధంగా న్యాయవాదులు అందరూ ఈ సేవా కేంద్రాల్లో కేసులు దాఖలు చేయవచ్చునని పేర్కొన్నారు. కార్యక్రమంలో మొదటి, రెండో మేజిస్ట్రేట్‌లు పద్మసాయి, శ్రీ.స్వాతి,బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గొస్కుల శ్రీనివాస్, సెక్రెటరీ తిరుపతి, వైస్ ప్రెసిడెంట్ రమేశ్ ఉన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం



హుజూరాబాద్: మండలంలోని సింగాపూర్‌లో జయన్న ఫౌండేషన్, మాజీ ఎంపీటీసీ గుడిపాటి సరిత జైపాల్‌రెడ్డి సహకారంతో హైదరాబాద్ శంకర్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ప్రజలకు వైద్యులు కంటి పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



వీణవంక: మండల కేంద్రంలో కుక్కల బెడదతో ప్రజలు భయబ్రాంతులకు గురవుతున్నారు. ఇటీవల ఓ ప్రయాణికుడు బస్సు ఎక్కేందుకు బస్టాండ్‌లో ఉండగా ఒక్కసారిగా కుక్కల గుంపు దాడి చేయబోగా త్రుటిలో తప్పించుకున్నాడు. ఇటీవల ఓ వ్యక్తి తహసీల్దార్ కార్యాలయం వైపు బైకుపై వెళ్తుండగా పిచ్చికుక్క వెంటపడింది. తప్పించుకొనే ప్రయత్నంలో బైకు అదుపు తప్పి కిందపడగా స్వల్పగాయాలతో బయటపడ్డాడు. మండల కేంద్రంలో నిత్యం రద్దీ ఉంటుంది, కుక్కలు వెంటపడుతుండటంతో ఉరుకులు పరుగులు పెడుతున్నారు. సంబంధిత అధికారులు కుక్కల బారి నుంచి కాపాడాలని కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
శ్రీధర్, ఎంపీడీవో, వీణవంక సెల్ నం: 99899 30710

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి ‘సాక్షి’ కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9393557752, 9848408781, 8790144227

సంఘాలు-కమిటీలు

బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా తిరుపతి



నియామక పత్రం అందుకుంటున్న తిరుపతి

మానకొండూర్: బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా మండలంలోని ఈదులగట్టెపల్లి గ్రామానికి చెందిన అప్పని తిరుపతిని నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షుడు గండమల్ల ఆనంద్‌గౌడ్ తెలిపారు. కరీంనగర్ ఎంపీ, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి చేతుల మీదుగా ఆదివారం నియామకపత్రాన్ని అందుకున్నాడు. నియామకానికి సహకరించిన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుగొండ నాగేశ్వర్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వెంకటరెడ్డి, మాడ వెంకటరెడ్డి, రంగు భాస్కరాచారి. ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు దూలం కళ్యాణ్‌గౌడ్‌కు తిరుపతి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

బీసీ ఆజాదీ యూత్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడిగా భాస్కర్



ఉత్తర్వులు అందజేస్తున్న సంజయ్‌కుమార్

హుజూరాబాద్: మండలంలోని రాంపూర్ గ్రామానికి చెందిన కుడికాల భాస్కర్‌ను బీసీ ఆజాదీ యూత్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడిగా నియమిస్తూ జాతీయ అధ్యక్షుడు జక్కని సంజయ్‌కుమార్ ఆదివారం నియామక ఉత్తర్వులు జారీ చేశారు. వరంగల్, నల్గొండ, ఖమ్మం ఉమ్మడి జిల్లాల ఇన్‌చార్జిగా భాస్కర్ వ్యవహరించనున్నారని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు చిలకమారి శ్రీనివాస్, బొంగొని అభిలాశ్‌గౌడ్, సంగెం సత్యనారాయణ ఉన్నారు.

జిల్లా ఫర్టిలైజర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగా మధు



ఉపాధ్యక్షుడు మధు, జాయింట్ సెక్రెటరీ రవి

జమ్మికుంట: కరీంనగర్ జిల్లా ఫర్టిలైజర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు హనుమంత రావు, జిల్లా అధ్యక్షుడు పెద్ది లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. నూతన కమిటీలో ఫర్టిలైజర్స్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడిగా జమ్మికుంట పట్టణానికి చెందిన గజవెల్లి మధు(రాఘవేంద్ర ఫర్టిలైజర్), జిల్లా జాయింట్ సెక్రెటరీగా దోమకుంట రవి (సాగర్ ఫర్టిలైజర్)ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా జమ్మికుంట ఫర్టిలైజర్స్ అసోసియేషన్ నాయకులు చిదురాల భాస్కర్, శ్రీనివాస్‌రెడ్డి, కృష్ణమూర్తి, సతీష్, వెంకటేశ్వర్లు, రాజు, సత్యనారాయణ, శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

ఏఐటీయూసీ ముత్తారం కమిటీ



ముత్తారం గ్రామకమిటీ

శంకరపట్నం: ఏఐటీయూసీ ముత్తారం భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన కమిటీని నియమించినట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి పిట్టల సమ్మయ్య తెలిపారు. ఆదివారం ముత్తారం గ్రామంలో భవన నిర్మాణ కార్మికుల సమక్షంలో ఏఐటీయూసీ గ్రామ కమిటీని ఎన్నుకున్నామని పేర్కొన్నారు. అధ్యక్షుడిగా నూనె రమేశ్, కార్యదర్శిగా కుమార్, కోశాధికారిగా రమేశ్, సభ్యులుగా ధనుంజయ, లక్ష్మణ్, చంద్రమౌళి, భాస్కర్, రాయలింగు , ఐలయ్య, సదయ్య, రాజయ్య, చంద్రయ్య, సమ్మయ్య నియామకమయ్యారు.

ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం గ్రామకమిటీ



ఆల్‌ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ముత్తారం గ్రామకమిటీ

శంకరపట్నం: ఆల్‌ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ముత్తారం గ్రామ కమిటీని నియమించినట్లు మండల అధ్యక్షుడు సుధీర్ ఒక ప్రకటనలో తెలిపారు. అధ్యక్షుడిగా కనుకం కరుణాకర్, ఉపాధ్యక్షుడు కనుకం ఆదిత్య, ఫారుఖ్, ప్రధాన కార్యదర్శి విజయ్, కోశాధికారి ప్రదీప్, సహాయకార్యదర్శి మహేశ్, ఆదిత్య, సభ్యులుగా మనీశ్, అజయ్‌ను నియమించినట్టు పేర్కొన్నారు.

జ్యోతిబాపూలే విగ్రహాలు ఏర్పాటు చేయాలి



వినతిపత్రం ఇస్తున్న నాయకులు

కరీంనగర్: నగరంలోని జ్యోతిబా పూలే మైదానంలో జ్యోతిబాపూలే దంపతుల విగ్రహాలు ఏర్పాటు చేయాలని కోరుతూ బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాచమల్లు రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్, యువజన సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సంజీవ్‌లు ఆదివారం కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అప్పటి ఎంపీ వినోద్ కుమార్ సర్కస్ మైదానాన్ని సుందరీకరించి జ్యోతిబాపూలే మైదానంగా నామకరణం చేశారని అన్నారు. ఆ మైదానంలో జ్యోతిబా పూలే దంపతుల విగ్రహాలు ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే కరీంనగర్‌లో బీసీ కులాలకు ఒకే వేదికలా బీసీ సంక్షేమ భవన్‌కు భూమి కేటాయించి నిర్మించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం పట్టణ అధ్యక్షుడు కాసరాజు, శివ, బీసీ సంక్షేమ సంఘం, అనుబంధ సంఘ నాయకులు పాల్గొన్నారు.